The first Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు దక్కన్

103326

Golconda Patrika. Hyderabad, Dn.

సంపుటము ౬ } శా. శ. ౧౮౫౪ అంగీరసనామ సం॥ర శ్రావణ శు॥ ౯ బుధవారము 10-8-32 { సంచిక ౫౮

నైజాం కాలేజీ చారిత్రిక సంఘము

పై సంఘము వారియొక్క ప్రారంభ సమావేశము జూలై ౩౧వ తేదీ ఆదివారము సాయంత్రము కాలేజీ హాలునందు జరుపబడెను. ఈ సభకు ఉపాధ్యాయులును, విద్యార్థులు అనేకులు వచ్చియుండిరి. అలీఘరునందలి ముస్లిమ్ విశ్వవిద్యాలయము యొక్క మునుపటి అధ్యక్షులగు డాక్టర్ జియాఉద్దీన్ అహమద్ యమ్. యల్. ఏ. గారు అన్యదేశములయందలి విద్యార్థి సంఘములు, సాంఘిక జీవితములను గురించి రమణీయముగా నుపన్యసించిరి. కళాశాలా ప్రధానోపాధ్యాయులగు డబ్ల్యు. టర్నర్ గారధ్యక్షత వహించిరి.

ఉపన్యాసకులు విద్యాభ్యాసమునకును, పాండిత్యమునకును గల తారతమ్యమును నిరూపించిరి. తరువాత ఆంగ్లహిందూ దేశములందలి పాఠశాలలను గూర్చి ప్రసంగించిరి. ఇంగ్లీషు పాఠశాలలలో విద్యార్థులే తమ పాఠశాలలకు యాజమాన్యము చేయుచుండిరనియు, ఉపాధ్యాయులు విద్యార్థులకు వలసిన సూచనలిచ్చుట, కనిపెట్టియుండుట మొదలగు పనులు మాత్రమే చేయుచుండెదరని వారని డాక్టర్ జియాఉద్దీన్ గారు నుడివిరి. ప్రస్తుతము అమలులో నున్న ఫ్రెంచి విద్యావిధానము ప్రకారము విద్యార్థి ఉపాధ్యాయుని సంరక్షణలోనుండును. ఉపాధ్యాయుడు విద్యార్థిని దండించినయెడల, ఆ విద్యార్థియొక్క తల్లిదండ్రులు తమ పిల్లవానిని దండించుటవలన తమకు గలిగిన నష్టమునకుగాను అచ్చుకొనవలసినదని చట్టమురీత్యా ఆ ఉపాధ్యాయుని కోరవచ్చును.

ఇంగ్లీషు పాఠశాలలయందు విద్యార్థుల యొక్క వ్యక్తిత్వము, శీలము అభివృద్ధిచేయుటకు మిక్కిలి శ్రద్ధవహింపబడుననియు, ప్రతి పాఠశాల అనేక శాఖలుగా విభాగింపబడుననియు, ఒక శాఖవారు మరియొక శాఖవారితో తీక్షణమైన పోటీ వహించియుందురనియు డాక్టర్ జియాఉద్దీను గారు వాకొచ్చిరి. ఈ విషయము విద్యార్థులకు దేశభక్తి బోధించుననియు, దేశభక్తవలననే ఇంగ్లీషువారు జర్మనీ యుద్ధములో జయమొందినారనియు వారు నుడివిరి. ఆంగ్లేయ పాఠశాలలయందు విద్యార్థులు సౌకర్యార్థము ఆటలు పందెములు విశేషముగనుండును. ఆంగ్లేయ విద్యార్థులకు తమ కళాశాలపై అభిమానగౌరవములు అతిశయించియుండును. వారి సాంఘిక జీవితము వారియొక్క సంఘసంబంధమైనట్టియు, విద్యాసంబంధమైనట్టియు సమాజములవలన వెల్లడియగుచున్నది. బ్రిటిషు ఇండియాలోని విద్యార్థులవలెగాక హైదరాబాదు రాష్ట్రమందలి విద్యార్థులు రాజకీయ విషయములతో జోక్యము కలుగజేసికొనలేదు. విద్యార్థులయొక్క అభిప్రాయములు ముందు అభివృద్ధి చెందవలసియున్నవి గనుక, వారు రాజ్యాంగ విషయములయందు పాల్గొనకూడదు. ఆంగ్లేయ విద్యార్థులు రాజకీయ వివాదాంశములతో నేలాటి సంబంధము కలుగజేసికొనరు.

ఇంగ్లీషు విద్యార్థుల స్వభావము

ఆంగ్లేయ విద్యావిధానము ఇటువంటి కోరదగిన విషయములను బోధించుచున్నది. ఇంగ్లీషు పాఠశాలలు మార్గదర్శకములుగా నెంచదగినవని ఉపన్యాసకులు అభిప్రాయపడిరి.

తరువాత జర్మని ఫ్రాన్సు దేశములయందలి విద్యావిధానమును గూర్చి డాక్టర్ జియాఉద్దీన్ గారు ప్రసంగించిరి. జర్మనీ దేశములోని విద్యార్థులు స్వతంత్రమును గురించి తప్పుడు తలంపులతో నుండిరి. ఇంగ్లీషు విద్యార్థులకుగల శాఖ పద్ధతి జర్మనీలో లేదు. కాని వారు విద్యాసంబంధమైన సంఘముల యందును విందుల యందును కలియుటయందు మిక్కిలి కుతూహలముతో నుండిరి. పాఠశాలాధికారులచే ప్రచురింపబడు పత్రికలయందు పాఠశాలలో పూర్వము విద్యార్థులుగనున్న వారిని ప్రస్తుత విద్యార్థులను గురించి వ్రాయబడుచుండెడిది. ఇంగ్లండులో ఫుట్ బాలు క్రికెట్లాడునట్లు జర్మనీలో విద్యార్థులకు కత్తులతో ద్వంద్వయుద్ధములు జరుగుచుండెడివి. జర్మనీ దేశములో గాఢమైన మచ్చ గలిగియుండుట ధీరుడైన పురుషునికి లక్షణము. ఇంగ్లీషు విద్యావిధానమునందు గల సుగుణములు, జర్మనీ విద్యావిధానమున కానరావు. జర్మనీలో యువకుల ప్రయత్నము సాఫల్యము కాలేదు. ఫ్రాన్సు దేశపు విద్యార్థులు పరదేశపు విద్యార్థులపై మిక్కిలి ఆదరణకలరు. కాని వారి విద్యాపద్ధతి జర్మనీ దేశపు విద్యవలె తప్పికమైయుండెను. అన్యదేశ విద్యలలోనెల్ల ఇంగ్లీషు విద్యావిధానము మంచిదని డాక్టరు జియాఉద్దీను గారు నుడువుచు ఉపన్యాసమును ముగించిరి.

ప్రధానోపాధ్యాయులగు టర్నర్ గారు వారి అంత్యోపన్యాసమున హిందూ దేశములోని విద్యార్థులకు నూతన ఊహలు ఉద్దేశ్యములు ఉండవనియు, వారి దారిద్ర్యమే దేశముయొక్క విద్యాభివృద్ధిని ఆటంకపరచుచున్నదనియు నుడివిరి. గవర్నమెంటువారు ఉపాధ్యాయుని ప్పరచుట విద్యార్థికి సహాయము జేయుట అను రెండు విషయములలో శ్రాకదారి జేయవచ్చునని టర్నరుగారికి శలవిచ్చినయెడల వారు విద్యార్థికే సహాయము జేతునని నుడువగా సభవారు ఆహ్లాద మొందిరి. సభ పూర్తి ఆయెను.

ఖూనీ

అనముకొండ ఆగస్టు ౩.—

ములుగు తహసీలు దస్తు రక్షకుడగు నొక అరేబియా దేశస్థుడొక మనుష్యుని ఖూనీ చేసెననియు ఒక స్త్రీని గాయములు పడునట్లు కొట్టెననియు అనుమానముమీద అరెస్టు చేయబడెను. ఈ అరేబియా దేశస్థుడు జూలై ౩ వ తేది సాయంత్రమొక కలాల్ దుకాణస్థుని వద్దకేగి అతనితో జగడము పెట్టుకొనెను. వెంటనే అతడు తనకత్తి తీసి కలాలువాని శిరస్సుపై పొడువగా అతడు వెంటనే మరణించెను. భర్తను రక్షించుటకై వచ్చిన "కలాలు" భార్యకు కొన్ని దెబ్బలు తగిలెను. హత్యచేసినవానిని న్యాయాధికారి సముఖమున హాజరుపెట్టుటకై సికింద్రాబాదునకు తీసికొని వచ్చిరి.

హిందూదేశపు "క్రికెట్" మంత్రికాడు

సి. కనకయ్య నాయుడుగారి ఘనత

వీరు ౭ సంవత్సరముల ప్రాయమునుండియు క్రికెట్ ఆటయందు అభిరుచికలిగి యుండిరి. పాఠశాలయందు విద్యాభ్యాసము చేయునప్పుడు వీరు నాలుగుసంవత్సరములలో ఈ ఆటలో పెంపొందించుకొనిరి. నాయుడుగారు క్రికెటు నందు గొప్ప పాండిత్యము గలవారి సంతతికి చెందినవారు. గత శతాబ్దముయొక్క చివరభాగము సందములో నున్న నాయుడు జింఖానా, అప్పుడు నాగపూరు నివాసస్థానము గాగల నాయుడుగారి కుటుంబము వారిచే నింపబడెను. నాగపూరునందే మన నాయుడుగారి క్రికెట్ విద్య ప్రారంభమాయెను. ౧౯౧౬ వ సంవత్సరమునుండి వీరు బొంబాయిలో ఈ ఆట నాడుచుండిరి ౧౯౨౬ వ సంవత్సరములో వీరు మిగుల నిపుణతగల ఆటకాడని గొనియాడబడిరి. రోయి కిల్నర్, విల్ఫ్రెడ్ రోడ్సు అను నిరువురు ఆంగ్లేయులు నాయుడుగారి ధైర్యసాహసములను మిగుల గొనియాడిరి.

౧౯౩౦ వ సం॥ లో వీరు మదరాసులో మొట్టమొదట క్రికెట్ ఆడి యుండిరి. మిగుల ప్రముఖులతోపాటు, వీరు నూతననియమములలో ౧౯౩౨ గెలుచుకొనుట వీరియొక్క ఘనతను సూచించుచున్నది. ఇదివరకు ప్రపంచములో నెవరును ఇట్టి అమోఘమైన జయమును గాంచియుండలేదు. నాయుడుగారు మదరాసు హిందువులకు నాయకుడుగా నుండి సంచారముచేయుచు సి. సి ముఠావారితో క్రికెటు ఆట ఆడెను. ఈ ఆటలో ఆనొక్కడే ౫౫ గెలిచెను. "ఎక్సెస్ లెవెన్" ముఠానాయకుడగు సోగోల్ షాక్సు మన నాయుడుగారి నాయకత్వమున ఉండుటతో ఆనుట సాధ్యమా అనువిషయము తరచుగా చర్చించుచుండెడివారు. వీరు మన నాయుడుగారిపై కడు అసూయ గలిగి, ఎట్లైనను వాని వంచన తన కన్నులారా గాంచవలెనని సదా వేచియుండిరి. ప్రస్తుతము ఇంగ్లండులో సంచారముచేయుచున్న హిందూదేశపు ముఠాలో మన నాయుడుగారు ముఖ్యులు. అక్కడ వీరు గెలుచుచున్న విధానమును బట్టిచూడ వీరి మేధాశక్తియు, ఆటనైపుణ్యమును విశదమగుచున్నవి. వేయేల వారియొక్క ఆటా కౌశల్యమును వర్ణింప నలవికాకున్నది.

నాయుడుగారు నిరుటి సంవత్సరముగూడ జయప్రదముగా నాడినను హిందూదేశపు జింఖానాకు సరిగా ప్రారంభించలేదు. ముప్పదియారు సంవత్సరముల వయస్సుగల హోల్కారు పటాలముయొక్క ఈ నాయకుడు "హాకీ, ఫుట్‌బాల్, టెన్నిస్, బిల్లియార్డ్సు" ఆటలయందు మిగుల నిపుణుడు.

ఒకస్త్రీ భావిలో పడిచచ్చుట

గోల్కొండ కాపురస్థుడగు పోలీసుపటేలు కనకయ్యగారి భార్యయగు తులసీ "దసిపదస్" అను నామె భావిలోపడి మరణింపగా ౩౦ తేదీన శవమును బయటకుతీసి శవశోధనకై నిన్న సికింద్రాబాదునకు తీసికొనివచ్చిరి. ఈమె ౩౦ వ తేదీ సాయంత్రము నీళ్లు తెచ్చుటకై భావికివెళ్ళి ప్రమాదవశముచే భావిలోపడగా, అచ్చటను ఒక బాలిక విని చుట్టు పక్కలవారితో చెప్పెనని తెలియుచున్నది.

"బులెటిన్."

మూడవ రౌండు టేబిలు సభ జరుపబడునా?

సాంఘిక సమస్యా పరిష్కారమును

బ్రిటిషు దొరతనమువారు ఆగష్టు మాసాంతము

లోపల ప్రకటింప దలచుట

సింధురాష్ట్ర విభజనమునుగూర్చి హిందువుల

ప్రతికూలాందోళనము

సాంఘిక సమస్యా పరిష్కారము

మూడవ రౌండుటేబిలు సభ

లండను టైమ్సుపత్రిక సూచనలు

"బ్రిటిషు మంత్రివర్గము సందడి యుండియూ ఉపసంఘమువారి రిపోర్టుల జరిగిన చర్చలనుబట్టి చూడ సాంఘిక సమస్యా పరిష్కారము పూర్తియగుచున్నట్లు కనబడు చున్నది. ఈ పరిష్కారమును యీ నెలాఖరు లోపుగానే దొరతనమువారు ఇండియాలోను బ్రిటనులోనుగూడ యేక కాలమందే ప్రకటించెదరు.

మరల రౌండుటేబిలు సభను జరుపుట వలన ... ఆలస్యమగునని హోరు గారు చెప్పియుండిరి ఆలస్యమను ... విజయమైనను గవర్నమెంటులో క్రొత్త చట్టమును పార్లమెంటు వారు ఆమోదించుట కత్యంతరము కలుగకుండ చేయవలెనని దొరతనమువారు ముఖ్యముగా కోరుచున్నారు.

"రౌండు టేబిలుసభ వెనుకటి రీతిగా యాభైమంది సభ్యులతోను జరుగక పోయినను దాని భావమునకు భంగము కలుగని రీతిని మూడవసారి సభ జరుపబడును. ఇట్లు పైని చర్చలను జరుపవలసిన అవసరము గలిగినది. ఇపుడు వివరములనుగూర్చి ఆలోచింపవలసి యున్నది. కావున కొంతమంది సభ్యులతో మూడవదియును కడపటిదియు నగు రౌండుటేబిలుసభ లండనులో సెప్టెంబరు నెల ప్రారంభమునందే జరుగును. ఆటుపిమ్మట దొరతనమువారు తమ సూచనలను పార్లమెంటరీ కమిటీవారికి అక్టోబరు నెలాఖరులోగా పంపబడును." అని లండను టైమ్సు పత్రికలో ప్రకటింపబడెను.

(రాయిటరు)

సాంఘిక సమస్యా పరిష్కారము

ఈనెల ౧౦ వ తేదీన ప్రకటింపబడును

సాంఘిక సమస్యా పరిష్కారమును బ్రిటిషు దొరతనమువారు ఈనెల ౧౦ వ తేదీన ప్రకటించెదరని రూఢిగా తెలిసినది

మూడవ రౌండుటేబిలు సభకు గల మూడు భాగములను మాత్రమే పిలిచెదరనిగూడ రూఢిగా తెలిసినది. వెనుక రెండవ రౌండుటేబిలు సభలో పాల్గొనిన అన్ని పక్షముల ప్రతినిధులను గూడిన సభ మండలిలోనే యుండును. ఇండియను సంస్థానాధిపతుల ప్రతినిధులను బ్రిటిషు రాజకీయ పార్టీల ప్రతినిధులును కలసి మూడవ రౌండుటేబిలు సభగా యేర్పడెదరు

గాంధి మహాత్మునకును రాజ ప్రతినిధికిని

ఉత్తర ప్రత్యుత్తరములు

ఇండియా మంత్రి నూతన విధానమును గూర్చి చేసిన ప్రకటన వెలువడగానే దానిని గూర్చి రాజప్రతినిధి గాంధి మహాత్మునకు వ్రాసెను. అందులకు గాంధి మహాత్ముడు వెంటనే ప్రత్యుత్తరమును పంపెను. రాజ ప్రతినిధి కలకత్తాలో నుండగా మహాత్ముని ప్రత్యుత్తరము రాజ ప్రతినిధికి చేరెను. గాంధి మహాత్ముని ప్రత్యుత్తరము అసంతృప్తి కరముగా నున్నదని దొరతనము వారు తలచిరి

మహాత్ముని లేఖలోని వివరములు

"ఇప్పుడు కాంగ్రెసునకును దొరతనమునకును జరుగుచున్న సంఘర్షణమును దొరతనమువారే ముందుగా ప్రారంభించిరి గాన దీనికొకప్పుడు ముగించవలెనని వారికి తోచుచో అప్పుడే వారు దీనిని ముగింపగలుగుదురు. కాంగ్రెసు వారిప్పుడు స్వరక్షణమును మాత్రమే చేసుకొనుచున్నారు భారత జాతీయ గౌరవమునకు భంగము కలుగని పక్షమున కాంగ్రెసు వారును శాంతికై కృషిచేయుదురు ... యుగివరకు నేను ... చేసిన ... నని" అని మహాత్ముడు రాజ ప్రతినిధి ... వ్రాసెను.

సింధురాష్ట్ర విభజనమునకు ప్రతికూలురగువారి సన్నాహము

సింధు రాష్ట్రమును విడదీయగూడదని కరపత్రమును ప్రకటించుట

సాంఘిక సమస్యనుగూర్చి బ్రిటిషు దొరతనమువారి పరిష్కారము త్వరలోనే వెలువడునని తెలియుటచే సింధు రాష్ట్రమును బొంబాయినుండి విడదీయుటకు ప్రతికూలురుగా నున్నవారి సన్నాహము చాల ప్రబలమైనది. సింధు రాష్ట్రమును విడదీయ గూడదనుటకు కారణములను తెలుపుచు వీరొక ప్రకటనచేసిరి "సింధు రాష్ట్రమును విడదీసినచో జనసంఖ్యలో మహమ్మదీయుల సంఖ్య చాల అధికమగును గాన శాసనసభలలో వారి ప్రతినిధులు మిక్కిలి హెచ్చుగా నుందురు. భారత దేశమున ఐదు పెద్ద రాష్ట్రములలో మహమ్మదీయుల జనసంఖ్య కంటె హిందువుల జనసంఖ్య మిక్కిలి హెచ్చుగా నున్నది. ఆ రాష్ట్రములలో హిందువులు మహమ్మదీయుల పట్ల న్యాయముగా ప్రవర్తింపనిచో సింధు దేశములోని హిందువులు చాల నష్టికి పాలుకావలసి వచ్చును." అని మహమ్మదీయ నాయకులిదివరకే బహిరంగముగా ప్రకటించిరి. గాన సింధు దేశమందలి హిందువులు చాల భయపడుచున్నారు. ఇప్పుడు సింధుదేశమును విడదీయుటకు ... ను ... యుండ కారణాలు మాత్రమే కలవు. సాంఘికముగను, ఆర్థికముగను చాల చిక్కులు కలుగగలవు. గాన రాజకీయాల కొరకుగా మోసపోవలెను. ఇట్టి సమస్య కలుగకుండ చేయుట వారికి విధియై యున్నది." అని హిందువులు ప్రకటించిరి.

ఢిల్లీలో జమయుతులు ఉలేమా సంఘమువారి ఊరేగింపు

ఊరేగింపు శాంతముగా జరుగుట

వర్షము హెచ్చుగా కురియుచున్నను జమయుతుల ఉలేమావారి ఆజ్ఞానుసారము జాతీయ మహమ్మదీయులు ... నాడు ఊరేగింపు జరిపిరి. అర్జి తెమ్మల పరిపాలనను ఖండించి జేయవలెనని ప్రకటన పత్రములను తీసికొని ... దేరిరి. చాలమంది పోలీసువారు గూడ ఊరేగింపుతో నుండిరి. ఊరేగింపు శాంతముగా జరిగినది. పిమ్మట జుమ్మా మసీదులో సభ జరిగినది. మౌలానా హుస్సేను అహమ్మదుగారి అధ్యక్షతక్రింద పలు తీర్మానము లామోదింపబడెను

సిటీ మేజిస్ట్రేటు చాల జాగ్రత్తగా పనిచేసినందున తొందర లేమియును కలుగలేదు.

బెంగాలి యువతి

విమానముపై ప్రపంచయాత్ర

కలకత్తా, ఆగష్టు ౯:—

కుమారి ఊర్మిళాదేవి మజుందారనుగారు బెంగాలి స్త్రీ త్రిలోకముందరు అను మిత్సపూర్ జిల్లాలో నుండి గా నున్నవారి సహాయముతో విమానముపై ప్రపంచ యాత్రజేయ నుద్దేశించి యున్నది.

జవహర్‌లాల్ నెహ్రూ సతీమణి విడుదల

అలహాబాదు, ఆగష్టు ౮:—

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారి భార్య ఈ నెలలు శిక్ష ననుభవించిన తరువాత సెంట్రల్ జేయిలునుండి నేడు విడుదల చేయబడెను.

ఐరావతి నదిలో మరియొక్క నావము

ప్రాణహాని యేమియు జరుగలేదు

రంగూను, ఆగష్టు ౮:—

మండలేనుండి ఐరావతి నదిలో ... నౌక ప్రమాదము తెలియవచ్చినది. ప్రయాణికులలో ఎవరికి ప్రాణహానియేమియు లేదు. క్రిందటివారము బాసెన్ స్టీమరు ... దెబ్బతిని ... యూరప్ యాత్ర ప్రయాణముకు ... సేవకునకు ... ఒక స్త్రీలు క్రొత్త వారని తీసుకొని వెళ్లినారు. ... ప్రమాదమునుండి తప్పించుకొని ... సమీపమునకు ... నదిలో మునిగిపోయెను. అందున్న ప్రయాణీకులను ... నెకొలెట్ స్టీమరు వారినందరు రక్షించి పంపి వెళ్ళినారు.

రైలుపట్టాలమీద సుఖనిద్ర

రైలు పయి ముంచగా మూసుకుపోటే ప్రమాదము తప్పినది

జూలై ... తేదీ ఉదయము రంగూనునుండి ... ఒక మామూలు బాయలుదేరి వెళ్ళుచుండెను. రంగూనునకు సమీపమున నొక బర్మాదేశము ... ఉదయము ... పట్టాలమీద నిద్రపోవుచుండెను. డ్రైవరు వానిని దూరముననే చూచి ... ఆపక పోయినచో అనిద్రించుచున్న బర్మా దేశీయుడు మరల మేల్కొంచకపోయిన వాడే ... డ్రైవరు ... అతనియొద్దకు ... గాఢనిద్రలో నుండెను. అతని తర్వాత పోలీసువారికి ... గించిరి. ... బుద్ధిపూర్వకముగానే ఆత్మహత్యకై ... పోలీసువారు కనుగొన వలెను.

అల్లుడు మామను చంపుట

(ప్రధాన న్యాయాధిపతి గారియొద్ద విచారణ)

మదరాసు, ఆగష్టు ౮:—

కట్టారి చెంగలిగాడు, అను యువకుడు గత మేనెల ౨౮ తేదిన తన మామయగు ముత్యాలు అను వ్యక్తిని హత్య గావించెనను నేరమున ... తేబడిన కేసు నేడు హైకోర్టులో ప్రధాన న్యాయాధిపతిగారియొద్ద సెషన్సులో విచారణకు వచ్చెను.

కేసు వివరములు ఏమన ముద్దాయి అనువాడు తన కుమార్తెను ముద్దాయికి పెండ్లిచేసి యిచ్చెను. భార్యాభర్తలు సుఖముగా నివసించుచుండిరి. కొని వారిరువురిలో ... కలహములు జరుగుచుండెను. గతనెల ... జనవరిలో ముద్దాయి తనభార్యతో వెన్నపురికి వచ్చెను. ముద్దా

[illegible] ఆమె చికిత్సకొరకు [illegible] తరువాత ఆమె [illegible] ముద్దాయి [illegible] అమె తల్లిదండ్రులు [illegible] ముద్దాయి [illegible] తరువాత ఆమె తల్లి [illegible] కత్తితో పొడువబడినదని [illegible] ముద్దాయి [illegible] కడుపులో కత్తితో పొడుచుబడిన [illegible] ఆసుపత్రికి గొంపోబడుచుండగ మార్గములో ప్రాణములు విడిచెను

పోలీసువారు [illegible] ముద్దాయిని అరెస్టు [illegible]

ముద్దాయి తాను నిరపరాధియని వాదించెను. విచారణలో న్యాయమూర్తికి సహాయము చేయుటకు ఒక ప్రత్యేక జ్యూరీ [illegible] విచారణ జరుగుచున్నది.

౧౦ యేండ్ల బాలికను బలవంతముగా చెరచుట

ముద్దాయి వదలివేయబడుట

— [illegible], ఆగష్టు [illegible] —

[illegible] అను యువకుడు గత మార్చి [illegible] అను ౧౦ యేండ్ల బాలికను బలవంతముగా చెరచెనను నేరముపై కేసు తేబడెను. ప్రధానన్యాయమూర్తిగారు కేసును విచారించి [illegible] ముద్దాయి నిర్దోషియని [illegible] తీర్పుతో [illegible] ముద్దాయిని వదలివేసిరి.

ఎల్గిన్ మరణించుట

కౌన్సిల్లో కాల్చబడిన పోలీసు

సూపరింటెండు

[illegible], ఆగష్టు [illegible] —

[illegible] పోలీసు [illegible] సూపరింటెండు [illegible] కౌన్సిల్లో బెంగాలీ యువకునిచే కాల్చబడిన [illegible] ఆసుపత్రిలో మరణించిరి. [illegible] విషమించెను.

సేటు గోవిందదాసుగారు కోటిరూపాయల

ఆస్తిని త్యజించుట

రాజకీయములలో గోవిందదాసుగారికిని

[illegible] అభిప్రాయభేదము కలుగుట

— [illegible], ఆగష్టు [illegible] —

[illegible] ఆస్తిని [illegible] గోవిందదాసుగారి [illegible] గోవిందదాసుగారి రాజకీయాభిప్రాయములవలన [illegible] చాల ధననష్టము కలిగినది. [illegible] గోవిందదాసుగారు [illegible] కోటిరూపాయల ఆస్తిని [illegible]

రంగూనులో అతివృష్టి

[illegible]

[illegible] ధనమిచ్చి [illegible] కొట్టుట

[illegible] మరణించుట

[illegible]

[illegible] ఆమె తీవ్రగాయములు [illegible] కొన్ని ఎముకలు విరిగినవి [illegible] ఆసుపత్రిలో [illegible] ఆమె ఆసుపత్రిలో మరణించెను. పోలీసువారు [illegible] నేరముకు చార్జిచేసిరి.

[illegible] నౌకపై [illegible] మునుగుటవలన ప్రాణనష్టము

247 మందిలో 31 గురిని మాత్రమే

30 వ తేదీ శనివారమునాడు [illegible] మునుగుటవలన నీటిలో పడిపోయిన 247 మంది లోను 31 మందిని మాత్రమే కాపాడగలిగిరి. 26 శవములు [illegible] తక్కినవారి [illegible] తెలియలేదు.

వి. జె. పటేలుగారు అమెరికాకు వెళ్లదలచుట

అక్కడ ప్రచారము సాగింతురు

వి. జె. పటేలుగారు త్వరలోనే అమెరికాకు వెళ్లెదరు. అటనుండి జపాను వెళ్లి జపాను నుండి యిండియాకు వచ్చెదరు. పటేలుగారు మూడు నెలలకు [illegible] 1933 [illegible] నుండి బయలుదేరి యిండియాకు వెళ్లెదను [illegible] భారతదేశమునందలి నిజస్థితిని అమెరికావారికి తెలియజేసెదను. ఇప్పటివరకు బ్రిటను యిండియా దేశముల కట్టి అనుకూల్యము కలుగలేదు. [illegible] వాదులుకూడ సలహాసంఘ [illegible] నాయకుల నిచ్చినందున [illegible] కార్యనిరోధము కలిగినది అని పటేలుగారు సూచించిరి.

వరించిన కన్యలభ్యము కానందున

ఆత్మహత్య

ధనికుడైన మహమ్మదీయ యువకుని మరణము

ధనికుడైన ఒక మహమ్మదీయ యువకుడు ఒక కన్యను [illegible] ప్రేమించెను. ఆమెను [illegible] వివాహమాడ నుద్దేశించెను. కాని ఆమె తలిదండ్రులకు [illegible] యువకుడు ఆ కన్యను [illegible] ప్రధాన రాజధాని మేజిస్ట్రేటు [illegible] ఆత్మహత్య చేసికొనెను.

[illegible] బాలికను పట్టు [illegible] పిల్లను ప్రశ్నించెను [illegible]

"నేను [illegible] ప్రేమించితిని [illegible] నాకు [illegible] విశ్వాసము కలదు. అందుచే నేను [illegible] యుండెదను" అని [illegible]

దాని [illegible] మేజిస్ట్రేటుగారు పిల్ల తల్లియొద్ద యుండునట్లు ఉత్తరువు చేసిరి. మహమ్మదీయ యువకుడు [illegible] భరింపలేక విషము త్రాగి [illegible] రాత్రి తన జీవితయాత్ర ముగించెను.

[illegible] వర్తకుని యింట దోపిడి.

వర్తకుని, భార్యను, కుమార్తెను స్తంభములకు కట్టివేసి

ధనమును, నగలను అపహరించిరి

[illegible] నుండి వేరొక ఆయుధ దోపిడి వార్త తెలియుచున్నది. [illegible] మంది దోపిడిగాండ్రు దివిటీలు, కత్తులు తీసుకొని [illegible] ఒక ధనికుడైన [illegible] వర్తకుని యింట ప్రవేశించిరి. వర్తకుని అతని భార్యా పిల్లలను స్తంభములకు కట్టివేసి ధనమును, నగలను తీసుకొని పారిపోయిరి. పోలీసువారు విచారించుచున్నారు. ఇప్పటికి ఒకనిని అరెస్టుచేసిరి.

రెడ్డి హాస్టల్ వార్షికోత్సవము

రెడ్డిహాస్టలుయొక్క వార్షికోత్సవము [illegible] మెహర్ [illegible] అది-సోమ-వారములందు హైదరాబాదు, [illegible] రెడ్డిహాస్టలు భవనమందు జరుగును. [illegible] తేదీ సాయంకాలము [illegible] గంటలకు సభ ప్రారంభమగును.

నవాబ్ బహదూర్ యార్ జంగ్ బహద్దరుగారు

అధ్యక్షత వహింతురు. [illegible] అంకితమౌ [illegible] సభకు విచ్చేయ గలందులకు ప్రార్థన.

ఇట్లు
రాజా వేంకటరామారెడ్డి బహద్దర్.
ఓ. బి. ఇ.
కార్యదర్శి.

పల్లెటూరి ప్రజల నివేదనము

కరీంనగరు

(ఒకవిలేఖరి)

ఎలుకదుర్తి

ఈ గ్రామము కరీంనగరుజిల్లా హుజూరాబాదు తాలూకా లోచేరినది. దాదాపు గృహములు కలవు. ఉపాధ్యాయుడు, పాఠశాలయు కలవు. పాఠశాల విద్యార్థులలో నూరు మంది పిల్లలుగలరు కొన్ని నిత్యము ౧౦ మంది మాత్రమే వచ్చుచుందురు. మహాశయులు ఆంధ్రోద్యమ ప్రచారకులగు ఉన్నవ వేంకటరామయ్యగారు ఇచటకు వచ్చిరి వీరు ప్రజలను పత్రికా పఠనము మున్నగు విషయముల గూర్చి శ్రద్ధవహించుటకై ప్రోత్సహించిరి

కరీంనగరు

ఇచ్చట ఆంధ్రభాషానిలయము కలదు. ముఖ్యముగా, ఇంగ్లీషు తెలుగు పత్రికలు తెప్పించబడు చున్నందున ధనము స్వల్పము వసూలగుచున్నది. అది ఖర్చు సరిపోవుచున్నది. స్థానిక ప్రముఖులు గ్రంథాలయ కార్యములు సాగునటుల శ్రద్ధలేదు, దీనికి కారణము సరియగు ప్రచారము లేకుండుటయే యని తోచుచున్నది. ఆంధ్రజన కేంద్రసంఘమువారు తగు ప్రచారముకై ప్రయత్నించినచో చాలమేలు కలుగగలదు. ఆంధ్రభాషా నిలయము కూడ అభివృద్ధి చెందగలదు.

ఆంధ్ర ప్రచారకులగు ఉన్నవ వేంకటరామయ్యగారు ఈ పురమునకు మహాశయులు ఇచటకు వచ్చిరి. స్థానిక గ్రంథాలయ కార్యనిర్వాహక వర్గ సమావేశము జరిపి గ్రంథాలయాభ్యుదయమునకై కృషిసల్పుటకు గాను సభ్యులను ప్రోత్సహించిరి వీరు స్థానిక పోలీసు [illegible] గారిని దర్శించిరి. వారు వేంకటరామయ్యగారిని [illegible] విషయము యిన కొన్ని ప్రశ్నలడిగిరి. ఆంధ్రోద్యమ తత్వమును తెలిసికొనిరి. కేంద్రసంఘ ప్రచారకులను [illegible]. ఇట్టి అధికారులున్న పల్లెల పరిస్థితులు చక్కబడు ననుటలో సందియము లేదు.

శ్రీయువజనసంఘము జనగామ

ఈ గ్రంథాలయము స్థాపితమై సుమారు 8 సంవత్సరములయి ౬-౭ సంవత్సరములు చక్కగా పనిచేసినది అధ్యక్షులగు డాక్టరు నరసింహారావుగారు సుమారు 2 సంవత్సరముల నుండి గ్రామమం దుండుట లేని కారణమున చందాదారుల కార్యదీక్షత సడలి గ్రంథాలయము నామమాత్రముగ నుండెను. అంగీరస ఆషాఢబహుళ అమావాస్య రోజున డాక్టరుగారు హనుమకొండలో నుండి వచ్చి యిచ్చటనున్న వారి దవాఖానాలో పురజనుల సమావేశము గావించి అధ్యక్షులు కార్యదర్శి నూతన చందాదారులు కార్యనిర్వాహక వర్గ సభ్యుల నెన్నుకొనుటకు జనులు హాజరగునటుల సమావేశపరచిరి. వారు మరల అధ్యక్షులుగ నెన్నుకొనబడుట పురజనులకు వారియందు గల ప్రేమ వాత్సల్యతను వెల్లడించినది. వకీలు రాజారెడ్డిగారు కార్యదర్శులు వారి కార్యదర్శి పదవిని పై గ్రంథాలయము దినదినాభివృద్ధి పొందగలదని పరమేశ్వరుని ప్రార్థించుచున్నాము.

కామారెడ్డి

అష్టావధానము

అంగీరస నామ సం॥ ఆషాఢ బ॥౧౨ గురువారము నాడు శ్రీయుత భూమిరెడ్డి న్యాయవాదిగారి ఇంటిలో వారి శిశువు నామకరణ సంస్కార మహోత్సవము జరుపబడినది. అందుకుగాను ఆవునూరు తా॥ కిష్టాపూర్ నుండి పండిత వెంకట నరసింహాచార్యులవారిని గూడ ఆహ్వానించిరి. శ్రీవారి వెంట యిందరో పండితులుగూడ వచ్చియుండిరి శ్రీవారు వయసునకు చిన్నవారలు బ॥ ౧౩ శుక్రవారమునాడు వారి విద్వత్పరీక్ష చేయబడెను. సాయంత్రము శ్రీయుత భూమిరెడ్డి న్యాయవాదిగారి భవనములోనే సభ ప్రారంభింపబడియెను. సంస్కృత పండితులు, ఆంధ్రపండితులు, కవులు, గాయకులు, విద్వాంసులు మరెందరో చేరియుండిరి. చిన్నవయస్కులగు పండితులవారు అష్టావధానము ప్రారంభించి వారిని పరీక్షించుటకయి ప్రేక్షకులు కడుపట్టుదల బూనిరి. అప్పుడు పండితులవారి మేధాశక్తి, కవితాధోరణి, [illegible] కొనుటవము తదితర గుణములు బయలుపడి సభ్యుల [illegible] ఆశ్చర్య నిమగ్నుల గావించెను. [illegible] కాదేగాని? తెలివి తేటలకు పిల్లవాడు గాని తేటుపడియెను వచ్చిన వారందరు తమ తమ స్థానములు మెలుపుము పద్యములు [illegible] చెప్పిన దుష్కర పద్యము యుక్తముగా పండితులవారికి [illegible] [illegible]గా మారిపోయినది. అప్పటి పంచుక్ శ్రీమాన్ లక్ష్మణరావు ఓవరుసీయరుగారు తమ నిజాంసాగరు కృత్యాగుణము చెప్పించిన సీసమాలికకు కడు సరసముగ నర్ధ నివారించి కచ్చితముగ వివరించినారు. పండితులు [illegible] [illegible]మునకు సరిపెట్టగనుంచి నారాయణరావు [illegible] నుండియు పండితులవారు కో[illegible] [illegible] [illegible] ముగల చేయబడిన పండితుల పట్టికలు [illegible] [illegible] కొక్కి. చెప్పవచ్చును కృష్ణయతు [illegible] [illegible] గ్రహముల నిచ్చి పోషించుగాక.

చనిపోయిన పిదప జీవుడుచేయు వింతపన్నులు

బర్మావారి నమ్మకము

బర్మాదేశీయులు చనిపోయిన మూడవ దినమున గాని శవమును పాతిపెట్టరు. [illegible] గలకు గల కారణము, చనిపోయిన వాని జీవుడు తాను ఇదివరలో పనిచేయు స్థలమునగాని లేక, [illegible]గా తాను వెళ్ళు స్థలములనగాని చూచి తనధర్మము నిర్వర్తించుననెడి నమ్మకమే. ఇది సత్యమని చూపుటకుగాను ఒక దేశభాషా వారపత్రికా సంపాదకుడగు హింసా అక్కుగారు ఈ క్రింది వింతగాథ చెప్పిరి.

ఆదివారమునాడుదయమున "సన్" అను ఒక బర్మా దేశీయ దినపత్రికా కార్యాలయములో ప్రూఫ్‌రీడరుగా పనిచేయుచున్న [illegible]తడు చనిపోయెను. ఇతడు ఒక సంవత్సరముగా సెలవు తీసికొనెను తాను మరునాడు [illegible] చనిపోవుదునని తెలియక సోమవారమునాడు కార్యాలయమునకేగి తాను ఇదివరలో చేయుచుండిన పనిని [illegible] [illegible]ంచవలెనని చెప్పెను. కాని [illegible] నాడు [illegible]యమే చనిపోయెను, ఆనవారమునాడు సాయంత్రమున పత్రికా సంపాదకుడు ఒంటరిగా కార్యాలయమునందు పనిచేయుచుండగా కాలిచప్పుడయినట్లును, చనిపోయిన వాని వెల్లమీద కాగితములు అటు [illegible] చప్పుడాయెను. ఇదియేమో అని సంపాదకుడు అప్పుడు [illegible] మూలలను పరీక్షింపబోగా చప్పుడు ఆగిపోయెను. కాని అతడు మరల [illegible] [illegible]లోకి పోయినపుడు చప్పుడు మరల ప్రారంభమాయెను. అతని కేమియు [illegible] తోచెను. మరునాడు రాత్రి సంపాదకుడు వచ్చుచుండగా [illegible] చప్పుడు వినిరి. మేనేజరు సంపాదకుని గదియందు గంటమ్రోగింపబడెను. నౌకరులు పల్లెవాడగా గదియందు చీకటిగా నుండెను. కార్యాలయమునందు ఇంకను చప్పుడగుచుండెను సంపాదకుడు ప్రూఫ్‌రీడరు చనిపోయినవాని తెలిసికొనినపిదప వారు కూర్చుండు కుర్చీతో అతడు వెళ్లవచ్చునని చెప్పెను. ఎవరో [illegible] యున్నట్లుగ అదుగులచప్పుడు క్రమముగా తగ్గిపోయెను. మరునాడు శవమును పాతిపెట్టినపుడు అతనితో పనిచేసినవారందరు వెళ్ళిరి. అప్పుడు అతనిని పనినుండి విడుదలచేసితిమని అక్షపత్రిక చదువబడెను తదుపరి ఎప్పుడును చప్పుడు వినబడలేదు.

గోలకొండ పత్రిక
అంగీరస నామ సం॥ శ్రావణ శు॥ ౯
బుధవారము

లోకమాన్య తిలకుగారి పుణ్యదినము

గడచిన ౧ఆగస్టునాడు విఖ్యాత దేశోద్ధారకులగు లోకమాన్య బాలగంగాధరతిలకుగారి ౧౨వ పుణ్య దినము. ఆనాడు భారతవర్షములోని వివిధ నగరములందు కీర్తిశేషుని యశోగానమునకై సభలు సమావేశ పరుపబడెను. ఆసందర్భమునందు ఆయన చేసిన నిరుపమాన సేవ అభివర్ణింప బడిన జనులందు సేవాసక్తి బీజములు నాటుకొలుప బడినవి.

మన హైద్రాబాదు నగరమునందును ఇట్టి యుత్సవము ప్రతివత్సరము జరుపబడు చుండినది. లోకమాన్య నిస్మారక నిధియొకటి స్థాపితమైయున్నది. దానియందు సుమారు పదివేల రూపాయలుకలవు ఈ నిధికి కార్యదర్శి మం దేశభక్త వామనరావు నాయకుగారు. వీరియధ్యక్షతతో గడచిన ౧ ఆగస్టునాడు సభజరుపదలచి ప్రభుత్వమువారి సెలవును ప్రార్థించిరి. సెలవుకోరవలసిన పని యేమి యని అడుగుటవలయును ఎందుకైన అందు కేమో. గష్తీనిషాన్ ౫౩ ప్రకారము ప్రతి బహిరంగసభకు సెలవు కావలయును కదా. ఆప్రకారమే శ్రీయుత బి. వి. పరేలు బి. ఎ. ఎల్. ఎల్. బి గారు శ్రీరాజాబహద్దరు కొత్వాలుగారికి విజ్ఞప్తి నంపుకొనిరట! కాని సభనాడు మూడుజాములవరకు బొంబాయి కూడ మతమునుండి సభజరుప గూడదని ఆజ్ఞవచ్చెను. ఈ కారణమువలన బహిరంగసభ ఆపివేయబడినది.

ఈ యుత్సవము గడచిన ౧౧ ఏండ్లనుండి జరుగుచుండెను. ఇంతకాలమునుండి దీనివలన నెట్టి యపాయమును వాటిల్లియుండలేదు. ఈ సంవత్సరమువల యీ త్రేవణము కలిగినోదు హూహ్యము. రెసిడెన్సి ప్రభుత్వమువారుకూడ ఈ విషయమున విజ్ఞప్తిని నిరాకరించిరట! ఒక సంవత్సరముసభ జరుగకపోయి నంతమాత్రమున లోకమాన్యుని యశశ్చంద్రిక మాసిపడ జాలదు. ప్రభుత్వము నారికచ్చటి ప్రజలయందు నమ్మకము కొన్నము గనుండుట మాత్రము కిదిని మగుచున్నవి. కీర్తిశేషులగు తమపెద్దలకు సంవత్సరమున నొకనాడు స్మరించుట హిందువులకు వేల సంవత్సరములనుండి అనుగ్రహితముగా వచ్చుచున్న సాంప్రదాయము. యదార్థము విచారించినచో ఇట్టిస్మరణ సభలకు సెలవు అవసరమేలేదు.

హిందూ మహమ్మదీయ మైత్రి

హిందూ మహమ్మదీయులలో శీఘ్రముగు విద్వేషము కలుగుచున్న ఈ కాలములో హైదరాబాదు నగరమునందున్న మనము వాల అదృష్ట వంతుల మనకొనవచ్చును. ఈరాష్ట్రమునవట్టి దౌర్జన్యములు, హత్యలు, దారుణ కృత్యములు లేవు. ఇందునకు ఇచ్చటి ప్రభుత్వాధికారులు చాలవరకు ప్రశంసనీయులే. అయినను, ముందైన నిట్టి సంతాపకరములగు సంఘటనలకు తావులేకుండవలయునని కోరుచున్నము, ప్రభుత్వమువారు, ముఖ్యముగ ఈ విషయములందు ఎక్కువ కృషి సల్పుచున్న జనాబునవాబు హైదర్ నవాజ్ జంగ్ బహద్దరుగారు గ్రహింపదగిన కొన్నివిషయములను, శాంతవాతావరణము కోరువారమై సూచింపదలచుచున్నాము. ఈ సూచనలు సదుద్దేశముతో, గాఢమగు దేశాభిమానముతోను, నిర్వ్యాజముగా ప్రకటింప బడినవి. కనుక ప్రభుత్వవిధానమును విమర్శించుచు వ్రాయబడినవని ఎవరును తలంపకుందురుగాక!

(౧) పాఠశాలలందును, కాలేజిలందునువిద్యా విధానమునందు హిందూ మహమ్మదీయులకు భేదములేకుండ జూచుట అవసరము. ఏవిషయములు ఒకమతమువారి కనుకూలములో ఆవిషయములు రెండవవారికికూడ ఏర్పరచుట.

(౨) గ్రంథనిర్ణయము సందొక మతమువారికి నొప్పికలిగించునట్టివి నిర్ణయింపకుండ వలయును.

(౩) మతవిద్య అవసరమే యనుకొనిన అందరికినిగుపవలెను. వలదనుకొనినచో ఎవరికినిలేకుండ బ్రిటిషిండియా గోపలె ఏర్పాటు చేయవలెను. కొందరికొకటి యవసరముగ నెంచి తక్కినవారికిది వలదని తీసివేయుట యుక్తికి తర్కమునకుఆగినను భావోద్రేకమును తృప్తిపరుప జాలదు. విశ్వవిద్యాలయమువారి మతవిద్యాధికారులు ఈ యంశమును తెలిసికొనుట అత్యవసరము.

(౪) సభల విషయమున ఏర్పడినగష్తీనిషాన్ ౫౩ అన్ని మతములవారికి సమానముగా వర్తింపజేయుట అవసరము. కఠినముచేయ దలచినచో అన్ని సంప్రదాయకముల వారికిని స్వేచ్ఛ చేయుట లాభప్రదము.

(౫) ప్రభుత్వోద్యోగములు మొదలగునవియిచ్చుటలో ఈవిషయమున ఎంతోసమభావముచూపవలసియున్నదని మాయభిప్రాయము-దూరదూరములందలి ప్రత్యేక మతసంస్థలకు వ్యక్తులకు దానధర్మములు జీతములు ఇచ్చుటలో ఆలోచించవలెను.

(౬) గొప్పఅధికారులు ప్రజాపతుమువారితో తరచుగా మాట్లాడుచు భేదభావముల దొలగించుటయేకాక తమమాటలను ఆచరణలోనికి తేవలయును.

ఇట్టివింకనెన్నియో కలవు. ఇట్టిక్రియాపూర్వకమైన మార్గము లవలంబించనిచో భవిష్యత్తు ఎట్లుండునో!

నీ భావమేమి ... ప్రదేశ
గష్తీనిషా ౫౩
మూడు నెలల పరుగు ... దాటి
నేటికి ౧౬౩ దినములైనవి.

స్థానికవార్తలు

బేగంబజారులో ఎలుకలు పడుట

ఆగస్టు ౧వ తేదినుండి బేగంబజారులో ఎలుకలు పడుచున్నవని తెలియుచున్నది.

వ్యవహార విషయము

హైదరాబాదు నగరమునకుగాను మరియొక అసిస్టెంటు పోస్టు మాస్టరు జనరలును నియమించుటకు ఉత్తరువు వేయబడెను.

రివిన్యూ ఉద్యోగులయొక్క తనిఖీ

నగరమందును, జిల్లాలయందును రివిన్యూ ఉద్యోగులయొక్క తనిఖీ ఆగస్టు ౨౪వ తేదిన జరుగును.

సూక్ష్మబుద్ధితో చేసిన అరెస్టు

గత సంవత్సరము నుండి మదరాసులో దొంగనాణెము చేసిన వారిని గురించి కేసు నడుచుచుండెను. ఈ కేసునకు సంబంధముండె ననుమానముతో, ఓకనిని అసిస్టెంటు గారును ఈనెల ౧వ తేదీన హైదరాబాదులో అరెస్టుచేసి మదరాసునకు పంపిరి.

ఒక ఖూనివానిని అరెస్టుచేయుట

గతమూడు నెలల నుంచి రసిడెన్సి కోటలో వాసము చేయుచున్న నివ్వాయ అనువాడు అరెస్టుచేయబడెను. రంగారెడ్డి తాలూకాలోని మామిడిపల్లి పేటలో జరిగిన ఖూనికేసు సందర్భములో గత ౬ మాసములనుండి వెదకుచున్న దితని కొరకేయని జిల్లా పోలీసువారు గుర్తించిరి. ఈ కేసులోని నేరస్థులు ఇంకన్ని సవ్వుడు దొరకవలసి యున్నారు.

లోకల్ ఫండు శాఖ

రాజశ్రీ హైదరాబాదు గారు, గంగాఖేడులోని వారిజాపురగిరి గ్రామములయందు లోకల్ ఫండు శాఖను స్థాపించిరి. అందులకుగాను దేవిదాస్ రావు పాండిపేల్ గారు ఇన్స్పెక్టరుగా నియమింప బడినది.

ఒక అద్భుతము

పోయినవారమున ఔరంగాబాదునకు సమీపమునున్న ఒక గ్రామములో నొక అర్చర్యకరమగు విషయము జరిగెను. చుట్టుపట్ల కొండలలోనుంచి; ఒక చేతియందు త్రిశూలము, మరియొక చేతియందు దీపములను పెట్టుకొన్న స్త్రీ వచ్చి, ఆ గ్రామపటేలును పిలువనంపి, తక్షణమే గ్రామవాసులందరును దివాళి ఉత్సవము జరుపవలెననియు. అట్లు జరుపనివారికి కీడు వాటిల్లుననియు చెప్పెను. ఈ విషయము చుట్టుపట్ల గ్రామములకు ప్రాకగా, వారందరు ఆమెను చూచుటకై గుంపులు గుంపులుగా వచ్చిరి. దేవతయని చెప్పబడుచున్న ఆ స్త్రీ, అన్ని గ్రామములు తిరుగుచున్నది. ఔరంగాబాదు జిల్లాలోనివారును బ్రిటిషువారి పాలనక్రిందనున్న అహమద్ నగరుజిల్లాలోని వారును అదేవత గౌరవార్థము, దివాళి ఉత్సవములు జరుపుచున్నారు. ఆమె మహాలక్ష్మి దేవియని ఆమె కోపర్ గాము సమీపమున గోదావరిలో ఈదెవనియు, అక్కడ దీపాలతోను దివాళి ఉత్సవము ఆగస్టు ౨౪వ తేదిన జరుపనియు ప్రజలు నమ్మకముతో నుండిరి.

మోటారు డ్రైవరు శిక్షింపబడుట,

ఆగస్టు ౭వ తేదిన ద్వితీయ న్యాయాధికారియగు పి. జె. అండెర్సన్ యం. బి. యి గారు, జి. ప్రకాశం అను నొక మోటారు డ్రైవరుని మోటారు వెహికిల్ చట్టములోని ౫౪వ సెక్షను ప్రకారము నేరస్థునిగా నిర్ణయించి. రూ ౫౦ జరిమానా చెల్లించునట్లును, అట్లు చెల్లింపనిచో మూడు నెలలు కఠిన ఆనుభవించునట్లును శిక్ష విధించెను. జరిమానా చెల్లించని పక్షమున ఆందులోనుండి రూ ౨౫, మోటారు ప్రమాదమువే నొచ్చిన వానికి ఇచ్చునట్లుగా న్యాయాధికారి ఆజ్ఞాపించెను. ముద్దాయి తరఫు వకీలుగారు, జరిమానా చెల్లించుటకు సోమవారమువరకు గడువియ్యవలెనని న్యాయాధికారిని కోరగా, వారంగీకరించిరి.

జేబుదొంగకు ఇరుకోనాడు దెబ్బలు,

కష్టయ్యఅను ౨౦ సంవత్సరముల వయస్సుగల ... కోముటి, హైద్రాబాదులోని పత్తర్ గట్టునదగ్గర, ... క్రిక్కిరిసి యుండగా నందులో లింగయ్య అనువాని జేబులోనుంచి రూ ౮ దొంగిలించెను. ౭వ తేది మధ్యాహ్నము ఇతనిని ద్వితీయ న్యాయాధిపతియగు పి. జె. అండెర్సన్ యం. బి. యి గారియెదుట హాజరుపెట్టగా వారు వీనికి ... నెలల ... గ్రామ ... బెత్తపు దెబ్బలు ... శిక్ష విధించిరి

జల్సామేలాదున్నబీ.

... గురువారం రాత్రి ౧౦½ గంటలకు ... అల్ హాజ్ మౌల్వీ అహమద్ ఖైరుద్దీన సాహెబ్ ... నటిఖానాలో జరిగిన జల్సాకు మహాఘనత వెందిన నైజాంగారు వేంచేసిరి. అల్ హాజ్ మౌల్వీ అహమద్ ఖైరుద్దీన్ సాహెబు ఖిబ్లాగారు మతసాధనని అనుసరించుటకు సూరత్పై ఉపన్యసించిన తర్వాత, చేతితో వ్రాసిన ఖురాను గ్రంథమును ఘనత చెందిన నైజాంగారికి సమర్పించిరి. నైజాంగారు ౧౧ గంటలకు వెళ్లిరి. ౧౩౫౧ సిం రబీఉస్సాని ౧౨ మొదలు ౧౭ వరకు ఉదయం ౯ గంటల మొదలుకొని ౧౨ గంటలవరకు మత సంబంధమైన ఉపన్యాసములు జరుగును.

హైదరాబాదు శాసనసభ

ఈ సభవారు అగస్టు ౩ వ తేదీ మధ్యాహ్నమున నవాబ్ వాలి ఉద్దౌల బహద్దూర్ గారి అధ్యక్షత క్రింద సమావేశమైరి. సభ్యులను శ్రీయుతులు నవాబ్ హాషిమ్ యార్జంగ్, వెంకట్రావు దేశాయి, నారాయణరావు గంగాఖేడ్ గారు, రాజా బహద్దర్ వెంకట రామారెడ్డి, పింగళి వెంకట్రామారెడ్డి దేశముఖ్, రాజా సుంద్రి రాజ బహద్దర్, నవాబు అక్బర్ యార్ జంగ్, గోపాల్ రావు బోర్ గాంకర్ అడ్వొకేట్, క్వాజా అబ్దుల్ అజీజ్ అడ్వొకేట్, జస్టిస్ బిష్పర్ షాద్, నవాబు అక్బర్ యార్జంగ్ గార్లను, జాగీరు దార్ల తరఫున ఒకరును సభకు వచ్చిరి.

యంత్రశాలల యందు పనిచేయు బాలురకు విద్యా మొదలగు సౌకర్యములు సమకూర్పవలెనని నవీగా కంపెని చట్టమును సవరించిరి. సెలెక్టు కమిటివారిచే ఏకగ్రీవముగా సంగీకరింపబడిన విధవా పునర్వివాహ చట్టమును గురించి చర్చింపవలసియున్నది. కాని దానిచర్చ ప్రస్తుతము ఆపవలసినదని కొందరు సభ్యులు సూచించిరి.

శాసనసభ్యులలో సనాతనులులేరు

జాగీర్దార్ వామన్ నాయక్ గారు, మహారాజ బహద్దర్ సర్ కిషన్ ప్రసాద్ గారి కడకేగి, శాసన సభలో సనాతనులకు ప్రాతినిధ్యము లేదనియు, కనుకనే విధవా పునర్వివాహ చట్టము విషయమై సనాతనుల తరఫున ఎవరు మాటాడలేదనియు, వెంటనే సనాతనులకు ప్రాతినిధ్య మొసంగబడవలెననియు నుడివిరి. ఆ దేవిధముగా శాసన సభలో సనాతనులకు ప్రాతినిధ్య మొసంగవలెనని సూచించిరి. ఈ విషయము గురించి సభలో కొంతచర్చ జరిగెను. సభ్యులలో శ్రీయుతులు డాక్టర్, నారాయణరావు, గోపాలరావు, రాజా మురళీధర్ రాయ్ బహద్దర్, రాజా బహద్దరు వెంకటరామారెడ్డి, పింగళి వెంకటరామారెడ్డి, వీరందరును సనాతనులే గనుక సనాతనులకు ప్రాతినిధ్య మొసంగని లోపములేదని కొందరు సభ్యులు నుడివిరి. ఈ విషయము గురించిన చర్చ యింతటితో ముగింపబడి ముందు జరుగుసభలో మరల చర్చింపబడును, సభ జరుగు తేదీకి ౫ రోజులముందు చర్చింపబడవలసిన క్రొత్త విషయములు తెల్పబడవలెను గనుక. ఈ విషయమింకను తెలుపబడలేదు గనుక ముందుసభలో చర్చింపబడుటకు వీలులేదనియు అధ్యక్షుడు. కొందరు సభ్యులు ఆక్షేపించిరి. విధవా పునర్వివాహమును గూర్చి ముందుసభలో చర్చజరుపవలెనని నారాయణరావుగారు ప్రతిపాదింపగా, సభవారు ఆమోదించిరి. సనాతనులకు రామచంద్రరావుగారు ముందు జరుగుచున్న సభను నమ్ముట కష్టమగునని ప్రార్థింపగా వారి ప్రార్థన సభవారంగీకరించిరి.

అసమ్మతమైన వివాహము

బలత్కారముగా జరిగిన వివాహమును, మహబూబునగరు జిల్లా మేజస్ట్రేటుగారు రద్దుచేసిరి. మహబూబునగరు కొత్తపురము డొకడు తన సమార్తనొక సాహుకారునకిచ్చి వివాహము చేయదలంచగా, ఆమె ఆవివాహము చేసుకొనుటకు తన అసమ్మతిని తెలియపరచెను గాని ఆ మొండి తండ్రి తన సమార్తె యిష్టమును ప్రధానముచేయక తనస్వంత జవాబుదారిమీద వివాహముచేసెను.

భర్త గృహమునకు ఆమె తన అయిష్టమును వెల్లడింపగా, భర్త ఆమె నొక గదిలోనుంచి తాళము వేసెను. అక్కడ ఆమె కడుదుఃఖముతో కాలము గడుపుచుండెను.

ఈ విషయము తండ్రికి తెలిసి వివాహము రద్దుచేయుమని అధికారులను ప్రార్థించి ఉత్తరువును పొందెను. కోర్టువారు ఆమెను భర్త గృహమునుండి కచేరిలో హాజరు పెట్టవలసినదని తన ఉద్యోగులను పంపిరి. వీరు ప్రతివాదియొక్క గృహమునకు చేరగానే, లోపలనుండి యొక స్త్రీ శోకించుచున్న ధ్వనియు, తలుపులు వేయబడెననియు అరచుట వినబడెను. కోర్టు ఉద్యోగులు తలుపులు పగులగొట్టి లోపల ప్రవేశించి, అక్కడ వారు ప్రతివాదియొక్క తో బుట్టువు ... కొనిరి, ప్రతివాది భార్య తనకు ... కొంటించకొని, ... వెంటనే వారి వివాహము రద్దాయెను.

తీవ్రమైన మోటారు సంఘట్టనము

అగస్టు ౫ వ తేదీన సికింద్రాబాదు రాష్ట్రపతి నివాసమున నాలుగురోడ్ల కలియుచోట ౧౨ మందిమిలిటరీ వారుకుటుంబముతో వచ్చుచున్న లారికి జేమ్సు బజారునుండి వచ్చుచుండు మోటారు వచ్చి గాఢముగా తాకెను. రెండు మోటారులును చెడిపోవి. కొన్ని ప్రాణహానియు మనకేకలుగ లేదు. లారిలోనివారికి కొన్ని దెబ్బలు తగిలినవి. వెంటనే అస్పత్రికి పంపబడిరి. ఈ విషయము పోలీసు సర్కిలు ఇనస్పెక్టరుగారు అక్కడకు వచ్చి కేసుని చారించిరి. డ్రైవరు నడుపుచున్న ఎ. జి. గ్రాంటుగారికిని లారీనడుపుచున్న వానికిని అభిప్రాయ భేదములు కలిగెను.

ఆరోగ్యశాఖోపన్యాసములు

వైద్య శాఖాపక్షమున దిగువ ప్రదేశములయందు నిర్ణీత తేదీల యందు కలరా, మలేరియా వ్యాధులగూర్చియును వివిధ రక్షణోపాయములగూర్చియును ఆరోగ్య నియమములను గురించి బొమ్మలు మొదలగు దృశ్యముల ద్వారా ఉపన్యాసము లొసగుట కేర్పాటు చేయబడినది.

సైఫాబాదు	౧౦ మొహరం	మంగళవారము
గౌలీగూడ (సుఖ్ వాడి)		
దేవాలయము వద్ద	౧౨ మొహరం	గురువారము
అక్బరుబజారు	౧౪ మొహరం	శనివారము

స్త్రీలు, కుష్ఠువ్యాధి

సికింద్రాబాదులోని కె. యి. యమ్ అస్పత్రి భవనములో బ్రిటిష్ మెడికల్ సంఘముయొక్క హైదరాబాదు శాఖ వారిసభ అగస్టు ౫ వ తేదీ సాయంత్రము ౫ గంటలకు జరిగెను. మేజరు యం. జి. నాయుడుగారధ్యక్షత వహించిరి. డిచ్ పల్లిలో గౌరవ వైద్యులగు డాక్టరు కెర్ గారు స్త్రీలయొక్క కుష్ఠువ్యాధిని గురించి ఉపన్యసించిరి. ఆఫ్రికాదేశములో కుష్ఠువ్యాధిచే బాధపడు స్త్రీలయొక్కయు పురుషులయొక్కయు సంఖ్య సమానమనియు, డిచ్ పల్లిలో నూటికి ౨౦. ౧౫ మాత్రమే స్త్రీలు కుష్ఠురోగులనియు ఆమెగారు నుడివిరి. సంతానము కలుగు వయస్సు మానవశరీరమున కెక్కువ హాని చేయునదనియు, ఆసమయమునందు కుష్ఠువ్యాధి కుదర్చనియెడల వృద్ధియగునదనియు ఆమెగారు సెలవిచ్చిరి, వ్యాధిచేతను బీదతనముచేతను శరీరము చెడునదనియు కుష్ఠువంటివ్యాధి రాకుండ తప్పించుకొనవలెనన్నయుక్తులు మంచి ఆరోగ్య పరిశోధనలయందుండవలెననియు వారుచెప్పి ఉపన్యాసము ముగించిరి.

అతివర్షము

ఉస్మానాబాదు, తుల్జాపూరు ప్రాంతములయందు గత వారమంతయు ఘోరవృష్టి కురిసినదని తెలియుచున్నది. కనుక పైరులు వేయుట ఆగిపోయినది. ఆప్రదేశములయందు మొత్తముమీద ఇప్పటివరకు ౧౭ అంగుళములవర్షము కురిసెను.

ఆత్మహత్య

కొర్వానులో నివసించు ౭౦ సంవత్సరముల వయస్సుగల నొక వృద్ధ స్త్రీ భావిలోనుదికి ఆత్మహత్య గావించుకొనెను. పోలీసువారా మొశవమును బయటకు తీయించి పంచనామ చేసి ఆవిషయమునుగురించి విచారించుచున్నారు.

నజరానా సమర్పించుట

అగస్టు ౭ వ తేదీన సికింద్రాబాదువాస్తవ్యులైన సేఠ లక్ష్మీనివాస్ గనేరివాల్ వారి ... రైల్వేస్టేషనువద్ద ఘనత వహించిన జయపూరు మహారాజాగారికి నజరానా సమర్పించెను. వీరు ఊటకమండలమునుండి బొంబాయి ప్రధాననగరమునకు పోవుచు వచ్చియున్నారు. ఈసందర్భమున ఘనత వహించిన మహారాజాగారును, మరి ఇతరులును పూలదండలతో సన్మానింపబడిరి.

తండ్రి ఇష్టములేకుండ ఒక స్త్రీ పెండ్లిచేసుకొనుట

ఔరంగాబాదు జిల్లాలోని గంగాపూరు గ్రామ కొత్వాలు సుశీలనొక మార్వాడియొక్క ౧౭ సంవత్సరముల వయస్సుగల సావాబాయి అను కుమార్తె తనతండ్రి ఇష్టము లేకుండా అప్పగాను కొత్వాలునకు మసల్ చంద్ పోమాని అని పెండ్లాడెను అ పిల్లతండ్రి ఆమెను ౫౦ సంవత్సరముల వయస్సుగల వానికిచ్చి వివాహము చేయదలచెను. కాని ఆమెకిది ఇష్టము లేదు. తనతండ్రి ఉద్దేశ్యము తెలిసికొని ఆమె ఒక వృద్ధురాలిని వెంబడి తీసికొని అబ్దుల్ కరీమ్ జాన్ ౨౫ తేదీన బొంబాయి దేవాలయమున శాస్త్రయుక్తముగా వివాహమాడెను. ఆ పిల్లతండ్రి కిషన్ లాల్ సావాకారిమీద పోలీసువారివద్దను నొక కంప్లెంటు దాఖలుచేసెను. నవదంపతులు హైదరాబాదునకు వచ్చి హైకోర్టువారి రక్షణలోనుండిరి. ఈకేసు న్యాయమూర్తులగు రాయ్ బహద్దర్ ... జంగు బహద్దర్ గార్ల యెదుట అగస్టు ౨౮ వ తేదీన విచారణజరుగునని తెలియుచున్నది.

మోటారు నజాగ్రతగాను దుడుకుగాను నడపినవాని నరెస్టుచేయుట

ఒక మోటారు డ్రైవరు అజాగ్రత్తగా మోటారును నడిపించుటవలన ౧౧ సంవత్సరముల వయస్సుగల నొకనికి దెబ్బలు తగిలెను కనుక ౫ వ తేదీ వానిని అబ్దుల్ గంజ్ పోలీసువారు అరెస్టుచేసిరి. దెబ్బలుతగిలినవానిని చికిత్సకై అబ్దుల్ గంజ్ అస్పత్రికి గొంపోయిరి.

డాక్టర్ అన్సారీగారు

డాక్టరు అన్సారీగారు శనివారము నాసిక్కునకు వచ్చిరి వారు ౧౧ వ తేదీన యచటనుండి ఆరోగ్యముకొరకు యూరపుకు వెళ్లుదురు. వారు ౬ మాసములవరకు యూరపులో నుందురు. వారు యచటనుండి బయలుదేరుటకుముందు ఎరవాడ జైలులోనున్న మహాత్మాగాంధి శ్రీమతి సరోజినిదేవి ప్రభృతులను దర్శించుటకు ఉత్తరువు అడుగగా నిరాకరింపబడినదని తెలియుచున్నది.

కానిస్టేబిల్ మునసబుగారిని తుపాకితో కాల్చుట

జూలై ౨౫ వ తేదీన గాటూరు మునసబుగారగు సయ్యిద్ హాఫీజ్ అల్లా దీన్ సాహెబుగారు వారి బంగళా ప్రక్కగా తనమోటారులో కొందరుస్నేహితులతో వెళ్లుచుండగా మునసబుకొత్త కానిస్టేబిలు చేతు పాకితో కాల్చబడెను. ఒకగుండు మునసబు వీపునకు తగులుటచే చికిత్సలో నున్నాడు. ఆమోటారు డ్రైవరుయొక్క బొట్టనవ్రేలికి కొన్ని గాయములు తగిలినవి. పోలీసువారు కానిస్టేబిలుని అరెస్టుచేసిరి.

దేరున నవాబుకును ఆలంగీరు ఫకీరుకును యుద్ధము

యథాప్రకారముగానే యుండుట

నవాబుకును ఫకీరుకును జరుగుచున్న యుద్ధములో క్రొత్త మార్పులేమియును లేవు. ఫకీరును అలంజబుఖానును సలరుజయి సేనతో మిస్కినీకి పడమట నున్న కొండలమీద నున్నారు సమజయ సేనలో కొద్దిభాగముమాత్రమే డాబావద్దనున్నది. తక్కిన సేనయంతయును వెడలిపోయినది.

గాంధి మహాత్ముని ఆరోగ్యము

కుడిచేతికి నొప్పి

ఉత్తరములను శ్రీఘ్రముగ చేరనీయకుండుట

గాంధి మహాత్ముడు చాల ఆరోగ్యముగాను ఉత్సాహముగాను ఉల్లాసముగాను నున్నాడు.

గాంధిమహాత్ముడు కుడిచేతిని బొత్తిగ ఉపయోగింపరాదని వైద్యులు సలహానిచ్చిరి. చాగ న్లాలు గాంధిగారిచే నిర్మింపబడిన మగనుచర్కాపై మహాత్ముడు నూలు వడకుచున్నాడు. మగనుచర్కాలో కాలితో త్రొక్కుటచే చక్రము తిరుగును. వైద్యులు మహాత్ముని కుడిచేతిని ఏ మాత్రము ఉపయోగింపరాదని సలహానిచ్చిరి. దేశమునందు కాంగ్రెసువారు జరుపుచున్న పని సంతృప్తికరముగా నున్నదని మహాత్ముడు సంతసించెను. ఇంత స్వల్పకాలములోనే యెట్టి సమాధానమును కలుగదుగాని సెడిడేవన్ను మహాదేవ్ను శిక్ష వేయబడినవారు శిక్షను పూర్తిగానను భవిష్య నవసరముండదు. ఈలోగానే వ్యవహారము తేలునను నమ్మకము తనకు కలదని మహాత్ముడు తెలిపెను.

ఉత్తరములను చాల ఆలస్యముగా నిచ్చుచుండుట

ఇదివరకు మహాత్మునకు ఇచ్చుచున్న ఉత్తరములను జయిలు సూపరింటెండెంటే పరిశీలించుచుండుటచే ౧, ౨ రోజులకంటె యెక్కువ ఆలస్యము లేకుండ నవి మహాత్మునకు అందుచుండెను. మహాత్ముడితరులకు వ్రాసిన ఉత్తరములను గూడ నాతలనే సూపరింటెండెంటు ౧-౨ రోజులలోనె టపాలో పంపుచుండెను. నెలరోజులనుండి ఉత్తరములు చేరుటకు ౨,౩ వారములు గూడ ఆలస్యమగుచున్నది. గాంధిమహాత్మునకు వచ్చిన ఉత్తరములను మహాత్ముడు వ్రాసిన ఉత్తరములను సూపరింటెండెంటు పరిశీలింపగూడదు, జయిళ్ల యినస్పెక్టర్ జనరలుగాని హోమ్ డిపార్ట్మెంటువారుగాని పరిశీలింపవలెనని యిటీవల ఆర్డరులు వచ్చినవి. అందువలన నీయుత్తరములన్నియును గవర్నమెంటు క్రొన్ని శేటరుక్కు పంపబడుచుండుటచే చాల ఆలస్యమగుచున్నది. గాంధిగారి మీరాబెనుగారు చూడగోరగా దొరతనమువారనుమతి నియ్యనందున నప్పటినుండియును గాంధిగారెవరినిగూడ చూచుటలేదు. ఉత్తరములనుమాత్రము వ్రాయుచున్నారు. ఇపుడీ క్రొత్త పద్ధతి వచ్చుటచే ఇటుపైని ఉత్తరములనుకూడ వ్రాయరని తెలిసినది.

బాల్య వివాహాల నేరము

పిల్లలకొరకై, ఆడపిల్లల తండ్రులకు జరిమానాలు

— వేమ్ముల అసిస్టెంటు డిల్లా మేజిస్ట్రేటు గారి ఎదుట బాల్య వివాహపు నేరము క్రింద హాజరుచేయబడినది. ఆమె తన యిద్దరు కుమార్తెలకు చిన్న వయస్సులోనే వివాహము చేసెను. అందులకు మేజిస్ట్రేటు గారామెకు రు ౧౦౦ జరిమానా విధించిరి. పెండ్లికుమారుల తండ్రులుకూడ హాజరుచేయబడిరి. వారికి చెరి రు ౧౫౦ జరిమానాలను మేజిస్ట్రేటు గారు విధించెను.

గాంధి దిన మహోత్సవ సందర్భమున
౧౧ మందికి శిక్షలు

నాగపూరు ఆగస్టు ౫ —

గాంధి దిన మహోత్సవ సందర్భమున అడవిసత్యాగ్రహము చేయ ప్రయత్నించిన వారిని నిన్న అరెస్టుచేసినది. ౧౧ మంది కాంగ్రెసు వాలంటీర్లకు మేజిస్ట్రేటుగారు ఒక్కొక్కరికి ౩ నెలలు కఠినశిక్షను విధించిరి.

హూయికరు గారి జమీను నిరాకరింపబడుట

వాణిజ్య సంఘ కాంగ్రెసు అధ్యక్షులైన హూయికరు గారి జమీను విషయములకు జుడిషనలు కమీషనరుగారు నిరాకరించిరి.

ఐరిషు ఫ్రీస్టేటు పార్లమెంటు

— —o— —

దేశాభివృద్ధికొరకు డివెలరాగారడిగిన ౨౦౦,౦౦౦ పౌనులను ఇచ్చుట అంగీకరించెను

— డబ్లిన్ ఆగస్టు ౫ —

దేశాభివృద్ధికి డివెలరా గారడిగిన ౨౦౦ ౦౦౦ పౌనులను డెయిలు పార్లమెంటు ఆమోదించెను. ౫౫ గురు అనుకూలురుగను ౩౩ గురు ప్రతికూలురుగనుండిరి. సభ అక్టోబరు ౧ తేదీవరకు వాయిదా వేయబడెను.

ఈ సొమ్మును ఏ ప్రకారము వినియోగించునది ప్రస్తుతము చెప్పవీలులేదు. ఒకవేళ చెప్పుటకు అవకాశమున్నను తెలియచేయు ఉచితము గాదు. ప్రస్తుతము యితర దేశములతో వర్తకము ఏర్పాటు చేయుటకు వీలులేదు. కాని ఎట్టి ప్రయత్నములను చేయతగిన దేశమును అట్లాంటిక జనరలు కోరినటుల ఫ్రీస్టేటు బ్రిటనుతో భాగస్వామిగా నుండజాలదని డివెలరాగారు నుడివిరి. ~~భాగస్వామిగా నుండుటకు స్వాతంత్ర్యముగనుం~~ గుల క్షేమమును కోరెడినను భాగస్వామిగా నుండుటకు అంగీకరించని స్వతంత్ర రాజ్యమునకు నష్టముల నొందు, అని డివెలరాగారు ప్రకటించిరి.

ప్రతిపక్షుల ఆక్షేపణ

వ్యవసాయశాఖామాత్యుడగు హోగన్ గారిట్లు చర్చ సందర్భమున నుడివిరి. డివెలరాగారు రాచకీయ మోసమును ప్రయోగించుచో బ్రిటనుతో పరిష్కారము కుదురగలదు. బ్రిటనుతో ఒక భూమిపై ముత్తముల గూర్చి తగాదాగా నున్నదని దేశమును డివెలరాగారు మోసపుచ్చుచున్నారు. డివెలరాగారు ఇంక వ్యవహారములనుగూర్చి తగవులాడుచున్నారు. భూమి ముత్తములను ఇవ్వకుండ అపుచేయుటకు ఎంతమాత్రము హక్కులేదు.

స్వతంత్ర కార్మికపక్ష సభ్యుడగు అండర్సన్ గారు ఇంగ్లండుకంటె తీవ్రముగ ఖండించిరి. బ్రిటను పట్ల డివెలరాగారు ద్వేషపూరితులై ప్రవర్తించుచున్నారని ప్రజలనుద్దేశించి ప్రకటించిరి.

మునకు అనుకూలముగ వోటుచేయనిచో నెందుకు కొట్టెదరని తెలియుచున్నది. డివెలరాగారికి బాంకుదొంగలు, దోపిడిగాండ్రు మరియితర దుష్టబుద్ధులతోడ్పడుచున్నారు. వీరిలో స్త్రీలుకూడ గలరు. కార్మికపక్షనాయకుడగు నార్టనుగారు కూడ ఆక్షేపించిరి. అత్యవసర పరిస్థితులను నివ్వహించు విషయమై ఆగమిస్తమగు విధానమును డివెలరాగారు అవలంబించలేదని నార్టనుగారు ఆక్షేపించిరి.

దేశము విప్లవమునకు బయలుచున్నది. రక్తపాతము దౌర్జన్యములు రష్యాలో జరుగునటుల జరుపవచ్చునని వ్యవసాయశాఖామాత్యుడనెను. ఇట్టి విమర్శకులకు ప్రత్యుత్తరమిచ్చుట నీయక మంత్రులు మౌనముగ కూర్చుండిరి. ముందు జరుగబోవు చర్చలో ప్రత్యుత్తరము నిచ్చుటకు సిద్ధపడుచున్నారు.

బర్ద్వాన్ జిల్లాసభ

---

౧౫ మందికి శిక్షలు

కాట్వా ఆగస్టు ౧ —

జూలై ౨౭ తారీఖున జరిగిన బర్ద్వాన్ జిల్లా సభా సందర్భమున అరెస్టుచేయబడిన ౧౭ గురిలో ౧౫ గురు ౩ నెలల కఠినశిక్షయు ౧౦౦ రూపాయల జరిమానాయు విధింపబడిరి. జరిమానా ఇవ్వనిచో వారు ౬ వారములు అధికశిక్ష ననుభవింపవలెను. తక్కినవారు విడుదల చేయబడిరి.

బొంబాయి కార్మికనాయకునిపైని
రాజద్రోహపు కేసు

అందరికిని సాధారణ శిక్ష వేయబడుట

మేడే సభలో కార్మికనాయకు లొసగిన ఉపన్యాసములు రాజద్రోహకరములుగా నున్నవని కేసు వేయబడెను. ఆ కేసులో తీర్పు చెప్పబడెను.

'ధనవంతులును జమీందారులును కూలివారిని దోచుకొనుచున్నారు. వారి రక్తమును పీల్చుచున్నారు. దొరతనమువారికి తెలిసియే వీరిట్లు చేయుచున్నారు' అని కార్మికనాయకులు సభలో నుడివిరి అని ప్రధాన మేజిస్ట్రేటు తీర్పులో వ్రాసెను.

నౌకవర్తకుల యూనియను అధ్యక్షుడు ఎం ఆర్ షెటే కార్యదర్శి చార్లెసు మస్కరెనుహాను గిరినికమగరు యూనియను ఉపాధ్యక్షుడు అబ్దుల మజీదు గార్లు ౧౨౪ (ఏ) ౧౫౩ (ఏ) సెక్షనుల క్రింద నేరము చేసిరని తారీఖుదారికి వల్లెరము కఠినశిక్షను చెరి ౩౦౦ జుల్మానాతో చెరి ౩ నెలలు కఠిన మేజిస్ట్రేటు విధించెను.

భూకంపము

దూబెలో ౩౦ సెకండుల సేపు కుదుపు

వచ్చినదని సెలబు కొన్న దూబెనుండి భూకంపము సంభవించిన వార్తలు తెలియుచున్నవి. దూబెలో ౩౦ సెకండులకాలము ఉన్నది. ప్రజలందరు భీతిల్లి గృహములనుండి బయటికివచ్చిరి.

నరకేసరి జ్యోతిష్యము

పరీక్షార్థము ఉచితము

మీరు ఫలము తెలుసుకొనుటకు ఉత్తరము వ్రాయుచో మీ మనస్సును తెలిసిన భూత భవిష్యద్వర్తమాన ఫలములను ఉచితముగ కొన్నిఫలముల సూచించెదము. తపాలు ఖర్చులకుగాను ౧–౯–౦ తోపాటు పోస్టుకార్డులలో పంపవలెను. మేము సూచించినఫలము తృప్తికరముగ యున్నచో భవిష్యత్తును గురించి పూర్తి ప్రశ్నలకు ౧ రెండుసంవత్సరముల ఫలము వ్రాయుటకు రు ౧ లు పూర్తిగా అయిన ఫలమునకు రు ౫ లు స్వయముగావచ్చి విచారించువారు ఒక రూపాయి మాత్రము ఇవ్వవలెను.

చిరునామా :— యన్ ఆచార్య 510 A రెసిడెన్సీ బజారు (రెసిడెన్సీ పోలీసు స్టేషను వద్ద) హైద్రాబాదు (దక్కను)

రొట్టెచేయనందుకు ముక్కుకోసెను

జూన్ నెల ౩౦ వ తేదీ రాత్రి ౧౧-౩౦ గంటలకు బొలారంబులోని కలాసిగూడెములో నివసించు మిర్జా మహమ్మద్ ఆలీబేగ్ అనువాడు రొట్టె చేయనందుకు తన భార్యయగు సాహెబ్జాదీ బేగమ్ యొక్క ముక్కును కత్తితో కోసెను. ఆమె గంభీరగాయముగా ఏడ్వగా వినియింటియందున్న ఆమె పిల్లలు మేల్కొనిరి. ముస్తాక్ ఆలీబేగ్ అను ౧౨ సంవత్సరములవయస్సుగల ఆమె జ్యేష్ఠపుత్రుడు వెళ్లి పోలీసువారిని తీసుకొనివచ్చెను. వారువచ్చి ఆమెను కోసివేయబడిన ముక్కుయొక్క భాగముతోసహా బొలారం ఆస్పత్రిలోనికి తీసికొనివెళ్లిరి. తరువాత ఆమెను చికిత్సకై కే. యి. యమ్ ఆస్పత్రికి గొంపోయిరి. పోలీసువారు ముద్దాయిన్ని ఇండియన్ పీనలుకోడ్ ౩౨౬ వ సెక్షన్ ప్రకారము అరస్టుచేసిరి. ఈకేసు ఆగస్టు ౭ వ తేదీమధ్యాహ్నము ద్వితీయ న్యాయాధిపతులగు పి. జె. ఆండర్సన్ యమ్. బి. యి గారి ఎదుట పెట్టబడెను.

బొలారం సివిల్ ఆస్పత్రిలోని డాక్టరు అన్సారీగారు జూను నెల ౩౦ వ తేదీ తనదగ్గరకు పోలీసువారి వద్దనుండియు ఫిర్యాదివద్దనుండియు ఉత్తరములను పిర్యాదియొక్క కోసివేయబడిన ముక్కును తేబడినవనియు తాను ఆమెను కే. యి. యమ్ ఆస్పత్రికి పంపివేసితి ననియు చెప్పిరి.

హెడ్ కానిస్టేబిల్ అను అబ్దుల్ సామద్ గారు తాను సాహెబ్జాదీ బేగమ్ను ఆమెయొక్క నాసికాభాగమును జూను నెల ౩౦ వ తేదీ రాత్రి ౧౦ గంటలకు బయలుదేరి మోటారులో కే. యి. యమ్ ఆస్పత్రికి ౧-౨ గంటలకు తీసికొనివెళ్ళినానని చెప్పెను.

ఫిర్యాదియగు సాహెబ్జాదీ బేగమ్ తనయొక్క ఆందవికారము గనుపడకుండ మూసికొనుచు ఏడుపుస్వరముతో క్రిందివిధమున చెప్పెను. తాను ముద్దాయియు బొలారంలో ఒకయింటిలో నివసించుచున్నామనియు నేరము జరిగినరోజున భోజనముచేసి నిద్రించుటకు తనగదిలోనికి వెళ్లగానే తనభర్త వచ్చి ఆమెను బలాత్కారముగా పట్టుకొని ముక్కు కోసెననియు ఆమె పెద్దగా ఏడ్వుటవిని నిద్రలేచిన తన పెద్దకుమారుడు పోలీసువారిని పిల్చుటకై పంపెననియు పోలీసువారు వచ్చునప్పటికి తనభర్త ఇంటివద్దనే యున్నాడనియు ఆమె కోర్టువారికి [illegible] ఆమె గుర్తించెను. ముక్కు కోయుటకు కారణమేమని కోర్టువారు ప్రశ్నించగా రొట్టె చేయనందుకు [illegible] కోసెనని ఆమె చెప్పెను. ముక్కు [illegible] ముద్దాయిని తనభర్త [illegible] లేదనియు తనకు [illegible] నిజమేననియు [illegible] తప్పని తానంగీకరించుచున్నదనియు తనకేసాక్షు లెవరులేరనియు చెప్పెను. ముద్దాయియుమారుడగు ముస్తాక్ ఆలీబేగ్ తన తల్లిదండ్రులు సదా తగాదాపడుచుండెడివారనియు నేరము జరిగిన రోజున జరిగిన తప్పేమియు తనకేమియు తెలియదనియు చెప్పెను. తరువాత కోర్టువారు కేసును వాయిదా వేసిరి.

ఘోరతపస్సు

లాహోరు, జూలై ౩౧:—

కాంగ్రాజిల్లాలోని నంఠన గ్రామములో ఒక నెలనుండి రోజుల్కుతింటూ ౧౧౫ సంవత్సరములవయస్సుగల ఒకహిందూ బాలికయొక్క శవ దహనం చేసెను. ఆమె తన భర్త మరణానంతరము తానుజీవించుట వ్యర్థమని కనుమూతపర్యంతము ఒకపొలములోపలిబడి ఘోరతపస్సుచేయ నారంభించెను. తనమట్టుగ అన్నపానాదులను విడిచి ఆహారమును [illegible] నిలుచుండియే తపమాచరించుచుండెను. ఎవరెన్ని విధముల చెప్పినను ఆమె ఉద్యోగముండి [illegible] ఉపవాస వ్రతముచేసిన గోమకొలుచేతను ఆమె అవయవము లుడ్పెను.

నక్షత్రము వలన గలుగు వెలుతురు

నిర్మలమైన రాత్రియందుగల వెలుతురులో నక్షత్రములకల వెలుతురు వెల్తురుమాత్రమే వచ్చుచున్నది. నిగత వెలుతురు రాదే నక్షత్ర సంబంధముగా గాని, అరుణోదయముకలనగాని కల్గుచున్నది. అనేకమునందు నక్షత్రముల సంఖ్యలుగా నున్నట్లు కన్పడినను, యంత్ర సహాయము లేకుండ చూడగలిగిన ౬౦౦౦ లేక ౭౦౦౦ కంటె ఎక్కువ కనరావు. సూర్యచంద్రులకంటె, నక్షత్రములు అతి స్వల్ప వెలుతురు నిచ్చును. జ్యోతిశ్శాస్త్రజ్ఞులు అతి సమీపముగు నక్షత్రములుతెని భాగము, నక్షత్రములున్న భాగముకంటె చాల పెద్దదని కనిపెట్టియున్నారు.

ఇల్లు తగులబడుట

వరంగల్లు, హనుమకొండ, ఆగస్టు ౩:—

౨వ తేదీ సాయంత్రము ౭ గంటలకు పోలీసు స్టేషను వెనుకభాగమునకున్న ఒక తెలగవారి ఇల్లు పూర్తిగా తగులబడెను. అయిల్లు నెవ్వరు వారిలో పలువున్న ఒక స్త్రీయును, వారియొక్క శిశువు సురక్షితముగా బయటకు వచ్చిరి. సుమారు రూ. ౨౦౦ కిమ్మతుగల ధాన్యము, ధనము తగులబడెను.

ప్రపంచములోనెల్ల అతివృద్ధ దంపతులు

నిష్ సమీపమునగల నొక గ్రామమునందు నివసించు "ఫిల్లిప్పోవిచ్" అను పేరుగల నిరుపేద కృషికులే ప్రపంచములోకెల్ల వయోవృద్ధులగు దంపతులని యూటరు చెప్పెను. భర్త వయసు ౧౧౭ సంవత్సరములు. భార్యవయస్సు ౧౧౫ సంవత్సరములు. వారియువురకు వివాహము జరిగి ౧౦౦ సంవత్సరములైనవి. వారియువురును కేకదార్ఢ్యము కలిగి. ఒంటరిగా నొక పొలమునందు నివసించుచున్నారు. వారి గౌరవార్థము కొద్ది రోజులక్రిందట జరిగిన పండుగయందు వారి సంతతివారు ౧౦౦ కి పైగా పాల్గొనిరి.

కాలమాన నివేదిక

౧౩౫౧ వ ఫసలీ షహరేవరు ౧౭ మొదలు ౨౪ వరకు

(జూలై ౨౫ మొదలు ౩౧ వరకు)

వర్షము

ఈ వారములో వర్షము సామాన్యముగ కురిసెను. ఆదిలాబాదులో అధికవృష్టి కురిసెను. నైజాము రాష్ట్రములో సకటున ౨.౦౧ అంగుళముల వర్షము కురిసెను.

పైరులు

బీదరు, మెదకు, నిజామాబాదు జిల్లాలలో కొన్నిచోట్ల చెఱకు పైరున్నది. కరీఫ్ పైరు కొన్నిచోట్ల నాటినారు. కొన్నిచోట్ల కలుపుతీయుచున్నారు. మరికొన్నిచోట్ల పైరు బాగుగ నిలిచియున్నది. బీదరు, నిజామాబాదు, నల్లగొండ, వరంగల్లు, ఆదిలాబాదు, కరీమ్నగరు జిల్లాలలో కొన్ని ప్రదేశములయందు ఈ పైరు వర్షాధిక్యముచే చెడినది. పర్భణి, నిజామాబాదు, జిల్లాలలో దోమకాటు చేతను, బీదరు జిల్లాలలో ఎలుకల చేతను ఖరీఫ్ పైరు చెఱుపబడుచున్నది.

రబ్బీపైరు మంచి అభివృద్ధి స్థితిలోనున్నది

పర్భణి, గుల్బర్గా, రాయచూరు, ఆదిలాబాదు జిల్లాలలోని భూములు రబ్బీపైరు వేయుటకై తయారుచేయబడుచున్నవి.

పశుగ్రాసము

సాధారణముగా నీరు, పశుగ్రాసము కలసినంత దొరకుచున్నది. గుల్బర్గా, ఉస్మానాబాదు, జిల్లాలలో కొన్ని ప్రదేశములయందు ఇది తృప్తికరముగా దొరకుటలేదు. రాయచూరు జిల్లాభాగములయందు పశుగ్రాసము మంచిదిగ కలసినంత లేదు. ఔరంగాబాదు, ఉస్మానాబాదు, బీదరు, మెదక్, నల్లగొండ, నిజామాబాదు, వరంగల్లు జిల్లాలలో అక్కడక్కడ పశువుల జబ్బులున్నవి.

ధాన్యము

గోధుమలు, బియ్యము, జొన్నలు, సకటున హాలీసిక్కా రూపాయి ౧ కి ౧, ౭ ౪, ౧౫ శేర్ల వంతున చిల్లరగా అమ్ముచున్నారు. గతవారమున ఇవి హాలీసిక్కా రూపాయి ౧ కి ౧, ౭ ౪, ౧౭ శేర్ల చొప్పున అమ్మిరి. నిరుటి సంవత్సరము ఈ రోజులలో వీటిని హాలీసిక్కా రూపాయి ౧ కి ౭, ౭, ౨౧ శేర్ల వంతున అమ్మిడినారు.

నాసిక్‌లో దిగంబర గోసాయీలు

స్త్రీలత్యుత్సాహముతో వారిని స్పృశించుట

దిగంబర గోసాయీలను తాకుటకు స్త్రీ లొకరినొకరు నెట్టుకొన్న కారణమున గొప్ప కొలాహలముండెను. ఈ జనసమర్దముచేత కొందరు స్త్రీలకు దెబ్బలు తగిలెను. దిగంబరులగు సన్యాసులు ఐహికమును విసర్జించి ఆముష్మికము నపేక్షించిన తపోధనులగుటచే వారిని స్పృశించినయెడల తమప్రస్తుతసంకటములు పోయుటయేగాక ముందురానున్న ఇక్కట్లు గలుగవని స్త్రీలు గాఢముగా నమ్మిరి. ఈదృశ్యమును కన్నులారగాంచుటకై పవిత్రమగు త్రయంబకనగరమునకనేక యాత్రికులువచ్చిరి. ఇంతమందివచ్చినను పట్టణముమాత్ర మతి శాంతముగనుండెను. కనుక పోలీసువారికేలాటి శ్రమలేక విశ్రాంతిగనుండిరి.

త్రయంబక పురపాలకసంఘమువారు మిగుల తృప్తి చెందిరి. ఈదృశ్యమును గాంచుటకై వేలకువేలుప్రజలు వచ్చిరిగనుక పురపాలకసంఘమువారు రూ ౧౦౦౦ వ్యయపరచి త్రయంబకనగరముయొక్క పవిత్రతనుగూర్చి వార్తాపత్రికలలో ప్రచురించి దేశమంతయు తెలియునట్లుచేసిరి.

యాత్రికులు సుమారు ఒక లక్షరూప్యములు ఖర్చుపెట్టిరి. ఈ మొత్తములో చాల భాగము దిగంబరులగు గోసాయీలకు చెందెను. గోసాయీలకుగాను నొకబొంబాయి వర్తకుడు రు ౧౦౦౦౦ లు ఖర్చుపెట్టెను.

ఈ ఉత్సవము కాంతియుతముగ సమాప్తమయ్యెను గనుక ఈనెలలో ముందువచ్చు శుభదినములలో ఉత్సవములు జరుపుటకు గవర్నమెంటువారు అంగీకరింతురాయని అనేకులు ప్రజలలో ప్రబలెను. పుణ్యక్షేత్రములగు హరిద్వారము కాశీ ప్రయాగ ఉజ్జైనిలోని మేళలకంటెగాక త్రయంబకనగరములోని మేళలమీద అనేకరకములైన నిబంధనలున్నవి. మేళమనేది మొదట హిందూమతముయొక్క దేవుడగు బ్రహ్మనుండి ప్రారంభమయ్యెను.

కీత్ మిల్లర్ పతిగారు

అమెరికా దేశపు వైమానికుడగు హిండెన్ క్లార్క్ గారిని చంపినవారిలో ప్రసిద్ధ వైమానికుడగు విల్లియం లంకాస్టరు పై తేలిన ఖూనికేసులో ప్రసిద్ధ వైమానికురాలగు కీత్ మిల్లర్ గారు ప్రాసిక్యూషన్ తరఫున ముఖ్యమైన సాక్షిగా విచారింపబడవచ్చునని తెలియుచున్నది. ఇదివరలో తాను వలచియున్న వైమానికురాలగు మిల్లర్ నూవి అమెరికా దేశపు వైమానికుడు వలచియుండెనను ఈర్ష్యచే విల్లియం లంకాస్టరు అనువాడు క్లార్క్ అనువానిని చంపియుండవచ్చునను సాక్ష్యమును ప్రాసిక్యూషన్ కొన దలచినట్లు తెలియుచున్నది.

రాజేశ్వర పటేలు నివిడుదల

విఘ్నవిషయకమగు పనులందు పాల్గొనుచున్నారని అరెస్టు చేయబడిన రాజేశ్వర పటేలుగారిని చీఫ్ ప్రెసిడెన్సి మేజిస్ట్రేటుగారు విడుదలచేసిరి. కాని, మరి నలుగురు ౧౦ వ ఆగస్టునకు పోలీసువారి కట్టడియందుంచవలెనన్నరి.

గోలకొండ పత్రిక

త్రూపుబజారు హైదరాబాదు దక్కన్

సంవత్సరము చందా

రు. ౭—౦—౦

ఆరు ,, ౩—౮—౦

విడి పత్రిక ౦—౧—౪

REG No N 45

RegNo.M.2185

STAMP

Printed and published by K. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Dn. Edited by K. Balakrishna Reddy